


# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

గురువారం,
ఫిబ్రవరి 27, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## హైదరాబాద్‌లో సినీ నటుడు పోసానిని అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు



రాయదుర్గం మై హెూం భుజా అపార్టుమెంటులో అరెస్ట్ చేసిన పోలీసులు

సినిమా పరిశ్రమపై విమర్శలు చేశారనే ఫిర్యాదు నేపథ్యంలో అరెస్ట్

పోసానిపై నాన్-బెయిలబుల్ వారెంటును జారీ చేసిన రాజంపేట కోర్టు

## సీఎస్కేని ధోనీ గెలిపించినట్టుగా తమిళనాడు రాజకీయాల్లో విజయ్ ని గెలిపిస్తా: ప్రశాంత్ కిశోర్

తమిళనాడులో రాజకీయ పార్టీ పెట్టిన హీరో విజయ్

ఇవాళ మహాబలిపురంలో టీవీకే పార్టీ తొలి వార్షికోత్సవ సభ

ఒకే వేదికపై కనిపించిన విజయ్, ప్రశాంత్ కిశోర్



## ఈ ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతా: సీఎం రేవంత్

ఢిల్లీలో ప్రధాని మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ సమావేశం

సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్

ప్రధానికి పలు విజ్ఞప్తులు చేసినట్టు వెల్లడి



ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఐదు ప్రధాన అంశాలపై ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్ కమ్ రైల్ ప్రాజెక్ట్, డ్రైపోర్ట్, రక్షణ రంగ ప్రాజెక్టులకు సహకరించాలని, సెమీకండక్టర్ల ప్రాజెక్టు తెలంగాణకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఐపీఎస్ ల కొరతపై ప్రధానికి వినతిపత్రం ఇచ్చారు. అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. మూసీ ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక ప్రధానితో సమావేశం అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఐదు రాష్ట్ర విజ్ఞప్తులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం అవసరం అని స్పష్టం చేశారు. క్యాబినెట్ ఆమోదం తీసుకురావాల్సిన బాధ్యత కిషన్ రెడ్డి, బండి సంజయ్ లదేనని అన్నారు. ఈ ఐదు ప్రాజెక్టులు సాధించుకుని వస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతానని అన్నారు. మెట్రో విస్తరణ అంశం కేంద్ర క్యాబినెట్ ముందుకు రాకుండా కిషన్ రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అటు, బీఆర్ఎస్ నాయకత్వంపైనా రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారని, కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానస్పద పరిస్థితుల్లో మృతి చెందారని వివరించారు. కేటీఆర్ బిజినెస్ పార్టనర్

(మిగతా 2వ పేజీలో)

## అల్టిమేట్ గా మనందరినీ నడిపించే శక్తి భగవంతుడే: సీఎం చంద్రబాబు

మహా భక్తి ఛానల్ తీసుకువచ్చిన మహా న్యూస్ వంశీ

నేడు నాగార్జున వర్సిటీ వద్ద ప్రారంభోత్సవ కార్యక్రమం

హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు



మహా న్యూస్ వంశీకృష్ణ తమ గ్రూప్ నుంచి కొత్తగా మహా భక్తి చానల్ ను తీసుకువచ్చారు. ఈ చానల్ ప్రారంభోత్సవ కార్యక్రమం నేడు గుంటూరు సమీపంలోని నాగార్జున యూనివర్సిటీ వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ఈ మహా భక్తి ఛానల్ ప్రజాదరణ పొందాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. “మహా న్యూస్ వంశీ గురించి నాకు తెలుసు. ఆంధ్రజ్యోతిలో చిన్న రిపోర్టర్ గా చేరిన వంశీ కృష్ణ... అక్కడ్నించి మహా న్యూస్ లోకి వచ్చాడు. ఆ తర్వాత ఎంటర్టైన్మెంట్ చానల్ పెట్టాడు. ఇవాళ మహా భక్తి ఛానల్ ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించాడు. అందుకు ఆయనను అందరి తరపున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు. కొన్ని సార్లు చిన్న చిన్న వ్యక్తులే అసాధారణమైన శక్తులుగా తయారవుతారు. వంశీకృష్ణ కూడా అలాంటి వ్యక్తే. కృషి, పట్టుదల, తెలివితేటలతో వంశీకృష్ణ ఈ స్థాయికి ఎదిగారు. నాకు తెలిసినంతవరకు అతనికి భయం లేదు. నమ్మిన సిద్ధాంతం కోసం గట్టిగా నిలబడతాడు. అనేక సవాళ్లను వీరోచితంగా ఎదుర్కొన్నారు. ఈ రోజుల్లో అందరికీ ఒత్తిళ్లు

(మిగతా 2వ పేజీలో)



## కేఆర్ఎంబీ సమావేశానికి ఏపీ గైర్హాజరు...

## స్పందించిన తెలంగాణ అధికారి రాహుల్ బొజ్జా

రేపు మరోమారు సమావేశం కావాలని నిర్ణయం

ఏపీ అధికారులు ఉద్దేశపూర్వకంగా హాజరు కాలేదన్న రాహుల్

తన వాదనలు రికార్డు చేసి కేంద్రానికి పంపించాలన్న బొజ్జా

## రేవంత్ రెడ్డి బాధ్యత గల ముఖ్యమంత్రి అయితే అలా చేయడు: కేటీఆర్ విమర్శ

బాధ్యత ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం,
రెస్క్యూ ఆపరేషన్‌పై దృష్టి సారించేవారన్న కేటీఆర్

ఎన్నికలు, ఢిల్లీ పర్యటనలు అంటూ తిరుగుతున్నారని విమర్శ

ఎస్ఎల్‌బీసీ ఒక డిజైన్ ఫెయిల్యూర్ అని
కేసీఆర్ ఎప్పుడో చెప్పారన్న కేటీఆర్







BK Media
వార్త మిర్రర్

మహా శివ రాత్రి పర్వ దినోత్సవం సందర్భంగా
రాచకొండ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి
ఆశీస్సులతో పురుడు పోసుకుంటున్న
బీకే మీడియా ‘ వార్త మిర్రర్ ‘
యూ ట్యూబ్ ఛానెల్‌ను
ఆశీర్వదించాలని కోరుతూ...


బద్దుల శ్రీధర్ యాదవ్
సీఈఓ, బీ కే మీడియా



# శ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం నుంచి శ్రీశైలం మహా క్షేత్రం వరకు 200 కిలోమీటర్ల మహా పాదయాత్ర

**2022 నుంచి 2025 వరకు వరుసగా జ్యోతిర్ముడితో 4 సంవత్సరాలు పాదయాత్ర చేసిన- సుక్క గిరిబాబు స్వామి**







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామంలోని శ్రీ శ్రీ శంకరనంద స్వామి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం నుంచి శ్రీశైలం దేవస్థానం వరకు 200 కిలోమీటర్ల మహా పాదయాత్ర చేపట్టిన. సంస్థన్ నారాయణపురం గ్రామానికి చెందిన సుక్క గిరిబాబు స్వామి జ్యోతిర్ముడితో ప్రతి సంవత్సరం పాదయాత్ర చేసి ఆ మహా గొప్ప శివలింగం స్పర్శ దర్శనం అందుకోవడం సుక్క గిరిబాబు స్వామి కోరిక. వరుసగా 2022 సంవత్సరం నుంచి 2023 వ సంవత్సరం 2024 వ సంవత్సరం 2025 వ సంవత్సరం వరుసగా నాలుగు సంవత్సరాలు సంస్థాన్ నారాయణపురం శ్రీ శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆలయం నుంచి శ్రీశైలం వరకు పాదయాత్రను విజయవంతం చేసిన సుక్క గిరిబాబు స్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ శివయ్య దర్శనం కోసం గత నాలుగు సంవత్సరాలుగా శ్రీశ్రీ శంకరానంద స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం నుంచి జ్యోతిర్ముడితో పాదయాత్రగా బయలుదేరుతున్నాను. నేను నా శరీరం సహకరించే వరకు ప్రతి సంవత్సరం పాదయాత్ర ని శ్రీశైలం శివలింగ స్పర్శ దర్శనం కోసం బయలుదేరుతానని తెలిపారు.





# రాహుల్ గాంధీతో సమావేశమైన సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ సభ్యులు

**చర్చల్లో పాల్గొని రాహుల్ గాంధీకి వినతి పత్రం అందజేసిన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర**

**రాబోయే అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సముచిత అవకాశాలు కల్పిస్తుందని రాహుల్ గాంధీ హామీ**

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : దేశ రాజధాని న్యూఢిల్లీ లో లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ తో సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ సభ్యులు సమావేశమై దాదాపు గంట పది నిమిషాల పాటు చర్చించడం జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న భగీరథుని వారసులు వివిధ రాష్ట్రాలలో వివిధ పేర్లతో పిలువబడే సగర (ఉప్పర) ల ఆర్థిక, విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో స్థితిగతులపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఆల్ ఇండియా సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి ఓంప్రకాష్ మహతో ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన 11 మంది ప్రతినిధులు రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. ఆయా రాష్ట్రాలలో సాల్ట్ మేకర్స్ పరిధిలోకి వచ్చే సగర ఉప్పరుల స్థితిగతులపై చర్చించడం జరిగింది. సగరులు అన్ని రంగాలలో ముందడుగు వేసే క్రమంలో సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైతే పార్లమెంటులో సమస్యలను లేవనెత్తుతానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాబోయే అన్ని ఎన్నికలలో దేశవ్యాప్తంగా ఉన్న సగరులకు రాజకీయంగా కాంగ్రెస్ పార్టీలో సముచిత అవకాశాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణలో సగరులను బిసి 'డి' నుంచి 'ఏ' లోకి మార్చాలని, ఫెడరేషన్ ను కార్పొరేషన్ గా మార్చి నిధులు కేటాయించాలని, 59 జీవో ను సవరణ చేసి సగరులకు ప్రభుత్వ కాంట్రాక్టు పనులలో రిజర్వేషన్ సంఖ్య పెంచాలని, కార్మిక సంక్షేమ మండలి చైర్మన్ పదవి సగరులకు ఇవ్వాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర రాహుల్ గాంధీ కి వినతి పత్రాన్ని అందజేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందిస్తూ సగరుల న్యాయమైన కోరికలను నెరవేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి సూచిస్తానని హామీ ఇచ్చారు.

# రేవంత్ బాధ్యత గల ముఖ్యమంత్రి అయితే అలా చేయడు: కేటీఆర్ విమర్శ

**బాధ్యత ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం, రెస్క్యూ ఆపరేషన్‌పై దృష్టి సారించేవారన్న కేటీఆర్**

**ఎన్నికలు, ఢిల్లీ పర్యటనలు అంటూ తిరుగుతున్నారని విమర్శ**

**ఎస్ఎల్‌బీసీ ఒక డిజైన్ ఫెయిల్యూర్ అని కేసీఆర్ ఎప్పుడో చెప్పారన్న కేటీఆర్**

రేవంత్ రెడ్డి బాధ్యత గల ముఖ్యమంత్రి అయి ఉంటే ఎస్ఎల్‌బీసీ ప్రమాదం, రెస్క్యూ ఆపరేషన్‌పై దృష్టి సారించి ఉండేవారని, కానీ ఆయన మాత్రం ఎన్నికలు, ఢిల్లీ పర్యటనలు అంటూ తిరుగుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రమాదాన్ని పక్కన పెట్టి చక్కర్లు కొట్టే రేవంత్ రెడ్డికి పాలన అంటే ఏమిటో తెలుసా? అని మండిపడ్డారు. 'సిగ్గులేదా జీడిగింజ అంటే నల్లగున్నా నాకేటి సిగ్గు' అన్నట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. ఎస్ఎల్‌బీసీ ఒక డిజైన్ ఫెయిల్యూర్ అని కేసీఆర్ ఎప్పుడో చెప్పారని తెలిపారు. రేవంత్ రెడ్డి చూడాల్సింది ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ కాదని, కేసీఆర్ చెప్పిన వీడియోను చూడాలని అన్నారు. అప్పుడైనా కొంచెం విషయ పరిజ్ఞానం వస్తుందని అన్నారు. పనులు ఆగిపోవడం వల్ల ఎస్ఎల్‌బీసీలో బేరింగులు పని చేయడం లేదనడం విడ్డూరంగా ఉందని కేటీఆర్ అన్నారు. పనులు ప్రారంభించడానికి ముందు టెక్నికల్ అసెస్‌మెంట్, జీఎస్ఐ సర్వే ఏమైనా చేశారా? అని నిలదీశారు. లేక గుడ్డిగా కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారా? అంటూ ఆరోపణలు గుప్పించారు. ఈ ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తాము డిమాండ్ చేస్తే దాని గురించి మాట్లాడకుండా పనికిమాలిన లీకులు, అక్కరకు రాని చిట్‌చాట్ ఎందుకని విమర్శించారు.

# ఈ ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతా: సీఎం రేవంత్

కేదార్ దుబాయ్ లో అనుమానాస్పదంగా చనిపోయారని, ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు అని రేవంత్ వెల్లడించారు. ఈ మిస్టీరియస్ మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. వీటిపై ఎందుకు జ్యుడిషియల్ ఎంక్వైరీ కోరడంలేదని నిలదీశారు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై ఇప్పుడేమీ మాట్లాడబోనని, ప్రాజెక్టులపై సాంకేతిక నివేదికలు వచ్చాకే మాట్లాడతానని అన్నారు.

# హైదరాబాద్‌లో సినీ నటుడు పోసానిని అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు



ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని రాయదుర్గం మై హోం భుజా అపార్టుమెంటులో ఉంటున్న ఆయనను ఏపీలోని రాయచోటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసి ఏపీకి తరలిస్తున్నారు. పోసానిపై గతంలో అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సినిమా పరిశ్రమపై విమర్శలు చేశారని స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి రాజంపేట కోర్టు పోసానిపై నాన్-బెయిలబుల్ వారెంటును జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈరోజు పోలీసులు రాయదుర్గం చేరుకొని పోసాని కృష్ణమురళిని అదుపులోకి తీసుకున్నారు. రేపు ఉదయం రాజంపేట కోర్టులో హాజరుపరిచే అవకాశముంది. తనను అరెస్టు చేయడానికి వచ్చిన పోలీసులతో పోసాని వాగ్వాదానికి దిగారు. పోలీసులు అతనిని అతికష్టంమీద అదుపులోకి తీసుకున్నారు.

# సీఎస్కేని ధోనీ గెలిపించినట్టుగా తమిళనాడు రాజకీయాల్లో విజయ్ ని గెలిపిస్తా: ప్రశాంత్ కిశోర్



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తమిళనాడు రాజకీయాల్లో ప్రవేశించిన సంగతి తెలిసిందే. తమిళగ వెట్రి కళగం (టీవీకే) పేరిట విజయ్ సొంత పార్టీని ప్రకటించాడు. లక్షలాది మంది హాజరైన ఓ భారీ బహిరంగ సభతో తన రాజకీయ ఆగమనాన్ని విజయ్ ఘనంగా చాటాడు. కాగా, వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, విజయ్ తన పార్టీకి ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సేవలు తీసుకుంటున్నాడని వార్తలు వచ్చాయి. ఇవాళ మహాబలిపురంలో టీవీకే పార్టీ మొదటి వార్షికోత్సవ సభ జరగ్గా... ఈ సభకు ప్రశాంత్ కిశోర్ హాజరుకావడం ఆ వార్తలు నిజమేనని నిర్ధారణ అయింది. ఈ సభలో ఒకే వేదికపై విజయ్, ప్రశాంత్ కిశోర్ కనిపించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సభలో ప్రశాంత్ కిశోర్ కాకపుట్టించే వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ ను ధోనీ గెలిపించినట్టుగా... తమిళనాడు రాజకీయాల్లో విజయ్ ని గెలిపిస్తానని ప్రతిజ్ఞ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ పార్టీ టీవీకేని గెలిపించి ధోనీ కన్నా పాపులర్ అవుతానని వ్యాఖ్యానించారు. ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిశోర్ కు ఉన్న ట్రాక్ రికార్డు అందరికీ తెలిసిందే. కాగా, తమిళనాట అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీ... అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకుంటుందని ప్రచారం జరుగుతోంది. డీఎంకే, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్న విజయ్... అన్నాడీఎంకేపై సానుకూల దృక్పథంతో ఉన్నట్టు తెలుస్తోంది.

# విజయ బ్రాండ్ పేరుతో రాష్ట్రంలో నకిలీ పాల విక్రయం

## విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

**విక్రేతలు, వినియోగదారులు... పంపిణీదారులు జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేసిన చైర్మన్ అమిత్ రెడ్డి, ఎండి చంద్రశేఖర్ రెడ్డి**

**నాణ్యతకు మారుపేరు తెలంగాణ విజయ డైరీ**






సికింద్రాబాద్, వార్తా మిర్రర్... ఫిబ్రవరి 26: తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ (టీజీడీడీసీఎఫ్) కు సంబంధించిన విజయ బ్రాండ్ ను కాపీ చేసి ప్రైవేటు డైరీలు వాడడం నేరమని ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి చెప్పారు. లాలాపేట లోని విజయ డెయిరీ ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డెయిరీ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోపరేటివ్ సొసైటీ చట్టం 1964 ప్రకారం ఫెడరేషన్ ప్రారంభమైందని చెప్పారు. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రాష్ట్రాల విభజన జరిగినప్పటి నుంచి రెండు రాష్ట్రాల్లో వేరువేరుగా సంబంధిత ఫెడరేషన్లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని వివరించారు. విజయ బ్రాండ్ అనేది ఇప్పటికీ ఉమ్మడి హక్కుగానే ఉందని అన్నారు. మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్, 1995 ప్రకారం స్వయం ప్రతిపత్తి తో పనిచేస్తున్న జిల్లాల పాల యూనియన్లు విజయ బ్రాండ్ ను వినియోగించుకోవడానికి వీల్లేదని పేర్కొన్నారు. విజయ బ్రాండ్ ను వినియోగించుకునేందుకు ఏ జిల్లా యూనియన్లకు సైతం అనుమతించలేదని పేర్కొన్నారు. కానీ రెండు రాష్ట్రాలలోని కొన్ని జిల్లా యూనియన్లు విజయ బ్రాండ్ ను చట్ట విరుద్ధంగా వినియోగించుకుంటున్నాయని ఆరోపించారు. ఈ విషయమై ఇప్పటికే సిటీ సివిల్ కోర్టును తాము ఆశ్రయించగా విజయ బ్రాండ్ ను అనుకరించే ఏ ఉత్పత్తులను తయారు చేయడం, విక్రయించడానికి చేయకూడదని మధ్యంతర ఉత్తర్వులను రెండు రోజుల క్రితం జారీ చేసిందని తెలిపారు. ఇప్పటివరకు కర్నూలు జిల్లా పరస్పర సహాయ సహకార సంఘం, వివిఎస్ఆర్ డెయిరీ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కృష్ణా జిల్లా పాల ఉత్పత్తి పరస్పర సహాయ సహకార సంఘం, శ్రీ సాయి దుర్గ ఎంటర్ప్రైజెస్, నెల్లూరు జిల్లా పరస్పర సహాయ సహకార పాల ఉత్పత్తి యూనియన్ లిమిటెడ్, ఆల్ రిచ్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఎస్ఆర్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్, విజయ మిల్క్ ప్రొడక్ట్స్, నార్మల్ మదర్ డెయిరీ తదితర సంస్థలు విజయ బ్రాండ్ ను అక్రమంగా వాడుకుంటున్నాయని తమ దృష్టికి వచ్చిందని వివరించారు. కోర్టు ఆదేశాల ప్రకారం పై సంస్థలతోపాటు ఏ ఇతర సంస్థలు విజయ బ్రాండ్ ను ఏ రకంగా వినియోగించిన చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని చెప్పారు. తమ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విజయ తెలంగాణ బ్రాండ్ పేరుతో తెలంగాణ పాడి రైతుల నుండి పాలు కొనుగోలు చేసి, నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను ప్రజలకు అందిస్తోందని అన్నారు. విజయ బ్రాండ్ నాణ్యతకు, ప్రజల నమ్మకానికి చిరునామాగా మారిందని అభిప్రాయపడ్డారు. విజయ బ్రాండ్ ను వినియోగించుకుంటున్న ఇతర సంస్థల వలన ప్రజలు తమపై పెంచుకున్న విశ్వాసానికి విఘాతం కలిగే ప్రమాదం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రైవేటు డెయిరీలు నాణ్యత పాటించకుండా పాలు, ఇతర పాల ఉత్పత్తులను రూపొందించే ప్రమాదం ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఉండి విజయ తెలంగాణ బ్రాండ్ ను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని వినియోగదారులు, విక్రేతలు, పంపిణీ దారులు అందరూ విజయ తెలంగాణ పాలు, పాల ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల తెలంగాణ పాడి రైతులకు మద్దతు ఇవ్వడమే కాకుండా రాష్ట్ర డెయిరీ రంగ అభివృద్ధికి తోడ్పడుతూ, రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందించినవారిగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎలాంటి సందేహాలు, ఫిర్యాదులు ఉన్నా 9121160569 నెంబర్ లో సంప్రదించాలని సూచించారు. ?

# యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి యాత్రను ప్రారంభించిన

### కేంద్ర గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

హైదరాబాద్ బర్కత్ పుర యాదగిరి భవన్ వద్ద శ్రీ శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి యాత్రను కేంద్ర గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, దేవస్థానం వంశపారపర ధర్మకర్త నరసింహమూర్తి, రథయాత్ర కమిటీ అధ్యక్షులు సద్ది వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎంపల బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ పడాల శ్రీకాంత్, డిడ్డి బాలాజీ, భువనగిరి రథయాత్ర అధ్యక్షులు ఫకీర్ కొండల్ రెడ్డి, ఉపాధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, కన్వీనర్ మరియు ప్రజా సంబంధాలు కార్యవర్గ సభ్యులు గుమ్మల మల్లేశం, బద్దం శ్రీనివాస్ రెడ్డి తదితరులు లక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి యాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు



### శ్రీశ్రీశ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం

### - శాస్త్రోక్తంగా కళ్యాణ నిర్వహించిన-ఆలయ చైర్మన్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్- సంతోష దంపతులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని. ఆలయ కమిటీ చైర్మన్,డాక్టర్ ర్యాకల శ్రీనివాస్-సంతోష దంపతుల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా జరిపారు. మండపంలో దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్టించి శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణానికి గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తిలకించారు.

## గుంతలమయంగా మారిన గొల్లగూడెం రోడ్డుకు మరమ్మతులు చేయించిన సుర్వి రాజుగౌడ్

### శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెం, నాగవారిగూడెం గ్రామాలకు బీటీ రోడ్డు వేయాలని అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిదులకు వినతి పత్రాలు ఇచ్చినా! ఆ రోడ్లను పట్టించుకున్న నాధుడే లేడు,నేడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గొల్లగూడెం గ్రామంలో జరిగే శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా పూర్తిగా గుంతలమయంగా మారిన గొల్లగూడెం రోడ్డును మట్టి పోయించాలని ఆ గ్రామ ప్రజలు కోరిన వెంటనే టిప్పర్లతో మట్టి పోయించి రోడ్డును బీజేపీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్ మరమ్మతులు చేయించారు,ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వర్తించిన గొల్లగూడెం బూత్ అధ్యక్షులు గోధుమగడ్డ జంగారెడ్డి, మండల నాయకులు సుర్వి లింగస్వామి గౌడ్ గోధుమగడ్డ నరేందర్ రెడ్డి,గోధుమగడ్డ మధు రెడ్డి, గోధుమగడ్డ రంజిత్ రెడ్డి,సుర్వి వెంకటేష్ గౌడ్,నరేష్ గౌడ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



### ఘనంగా సినీ నటుడు శివాజీ రాజా జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్ వార్త మిర్రర్ ఫిబ్రవరి 26... మా అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ఎఫ్ఎన్ సి సి మాజీ ఉపాధ్యక్షులు, సినీ నటులు శివాజీ రాజా ను బుధవారంగండికోట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు మానికేశ్వర్ నగర్ కు చెందిన నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గజమాలతో శివాజీ రాజాను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఓర్సు శేఖర్ , నాగరాజు ,శివ,శంకర్, వినోద్,బబ్లూ, శ్రీను,గుణ, శ్రీకాంత్,గిరి , ప్రకాష్ , శోభన్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా పలు శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దంపతులు





మిర్యాలగూడ, ఫిబ్రవరి 26:- (వార్త మిర్రర్) మహాశివరాత్రి సందర్భంగా బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సతీమణి మాధవితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములపల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శంభు లింగేశ్వరస్వామి దేవాలయంలో కుటుంబసమేతంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్. స్వామివారిని దర్శించుకున్నారు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆడవిదేవులపల్లి మండలంలోని శ్రీ పంచాయతన పార్వతీ పరమేశ్వర దేవస్థానము దర్శించుకున్నారు.అనంతరం వాడపల్లిలో కొలువై ఉన్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం దర్శించుకున్నారు. అనంతరం దామరచర్ల మండలంలో వాడపల్లిలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం దర్శించుకున్నారు.అనంతరం గూడూరు గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దర్శించుకొన్నారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని పార్వతి పరమేశ్వర ఆలయం, శ్రీ ఉమామహేశ్వర దేవాలయం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఓం నః శివాయ... అంటూ మారుమ్రోగిన శివాలయాలు లిమహాశివరాత్రి సందర్భంగా కిటికీటలాడిన ఆలయాలు

### పుణ్యా స్నానాలు, ప్రత్యేక పూజలతో పరవశించిన భక్తులు

### కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు





మిర్యాలగూడ, ఫిబ్రవరి 26:- (వార్త మిర్రర్) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని ప్రముఖ క్షేత్రాలు, ఆలయాలు భక్త జనులతో పోటెత్తాయి. ఓం నమః శివాయ, హర హర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తి పార్వశంతో భక్తులు చేసిన నినాదాలతో ఆలయాలు మారుమోగాయి. పవిత్ర నది తీరాలలో పుణ్యస్నానాలు, మహిమాన్విత మూల విరాట్ దైవదర్శనాలతో భక్తులు పారవశ్యంతో పునీతులయ్యారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం కనులారా వీక్షించి ఆనంద భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ఆలయాలు విద్యుత్ దీపాలంకరణలతో శోభను సంతరించుకున్నాయి. నియోజకవర్గంలోని ప్రసిద్ధిగాంచిన కృష్ణా - మూసీ (ముచికుందా) నదుల సంగమ క్ష్నేత్రమైన వాడపల్లి లోని శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి ని రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని దర్శించుకున్నారు. అడవిదేవులపల్లి లోని కృష్ణ తీరంలో ఉన్న పంచాయతన ఆలయాల వద్దకు భారీగా భక్తులు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి దైవదర్శనం చేసుకున్నారు. దామరచర్ల మండల కేంద్రంలోని త్రికోటేశ్వర ఆలయం, వేములపల్లి మండలంలోని శంభు లింగేశ్వర స్వామి ఆలయం, ఆమనగల్లు లోని రామలింగేశ్వర స్వామి ఆలయం, మిర్యాలగూడ పట్టణంలోని ఉమామహేశ్వర ఆలయం, పార్వతీ సమేత శివాలయం తోపాటు పలు గ్రామాలలోని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. దేవదేవుని దర్శనం చేసుకుని ఓం నమశ్శివాయ, నమః పార్వతీ పతయే హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తి పార్వశంతో చేసిన నినాదాలతో ఆలయాలు మారుమోగాయి. ఆయా ఆలయాల ప్రాంగణంలోని నవగ్రహ మండపాలు, నాగేంద్ర స్వామి పుట్టల వద్ద మహిళా భక్తులు దీపారాధన చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆయా దేవాలయ కమిటీలు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేశారు. అల్పాహారం, మజ్జిగ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయాలలో రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధి కారులు సందర్శించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

# నాడు నేడు రాజగోపాల్ రెడ్డి తోనే నియోజకవర్గ అభివృద్ధి కి నిధులు

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్



సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 26(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):

నాడు నేడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి తో నే నియోజకవర్గం అభివృద్ధి కి అధిక నిధులు వచ్చాయని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. బుధవారం డీసీసీ ప్రధాన కార్యదర్శి కరెంటోతూ బిక్షపతి నాయక్ తో కలిసి రాచకొండ లో అయన విలేకరుల తో మాట్లాడారు.నాడు 2022 లో ఎమ్మెల్యే పదవి కి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడం తో వచ్చిన ఉప ఎన్నికతో నియోజకవర్గనికి 500 కోట్ల కు పైగా అభివృద్ధి కి నిధులు వచ్చాయని..నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎమ్మెల్యే గా రాజగోపాల్ రెడ్డి గెలిచినా సంవత్సరం లోనే మళ్ళీ 500 కోట్ల కు పైగా నిధులు తెచ్చాడని చెప్పారు. ప్రతి పక్షం లో ఉన్నా అధికారం లో రాజగోపాల్ రెడ్డి ది ప్రజాపక్షంమేనని పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదివి రావాలని ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అని తెలిపారు.రాజకీయంగా రోజు రోజుకు దిగజారుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి తన ఉనికి చాటు కోవటం కోసం.. రాజగోపాల్ రెడ్డి మీద విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఫ్లోరిన్ ప్రాంతమైన మునుగోడు కు కాంగ్రెస్ హయాంలో నే కృష్ణా జలాలు త్రాగు నీరు కోసం ఈ ప్రాంత కి వచ్చాయని.. మిషన్ భగీరథ లో అవినీతి అక్రమ లకు పాల్పడ్డారని దీనికి చౌటుప్పల్ మిషన్ భగీరథ పైలన్ నిలువెత్తు నిదర్శనం అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ మాజీ కాట్రోతూ సాగర్, నాయకులు కరెంటోతూ శ్రీరామ్,జరుపుల జగన్ జినుకాల లింగస్వామి, గోపి,నరసింహ ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహాశివారాత్రి సందర్భంగా రాచకొండ లోని శివ లింగనికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మంత్రి రావాలని రాచకొండ హజ్రత్ గాలిఫ్

### దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు

### మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు

### యండి. రహీం షరీఫ్ సీనియర్ నాయకుడు



మాధగోని జంగయ్య గౌడ్ సంస్థాన్ నారాయణపూర్,ఫిబ్రవరి 26(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్): యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపూర్ మండల రాచకొండ హజ్రత్ గాలిప్ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజా గోపాల్ రెడ్డి మంత్రి రావాలని కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి. రహీం షరీఫ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో హజ్రత్ గాలిఫ్ దర్గాలో దట్టి కప్పి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాచకొండ ప్రాంతం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలి అంటే అది మన డైనమిక్ మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కే సాధ్యం అవుతుంది అన్నారు. హైదారాబాద్ నగరానికి కుత వేటు దూరంలో అన్న రాచకొండ ప్రాంతన్ని గత పాలకులు అభివృద్ధి చేయక పోవటం సిగ్గు చేటు అన్నారు గత బి అర్ ఎస్ పార్టీ ప్రభుత్వం పేరుకే రాచకొండ కమిషనరేట్ అని నామకరణ చేశారు తప్ప ఇప్పటి వరకు రాచకొండ ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి నోచు కోలేదు అన్నారు రాచకొండ ప్రాంతం రైతులకుప్రజలకు న్యాయం జరగాలి రాచకొండ ప్రాంతం ఒక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందాలి అంటే ఎమ్మెల్యే రాజా గోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలి అప్పుడే పూర్తి స్థాయిలో రాచకొండ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుంది అన్నారు మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నాం ప్రజల మనిషి ఇక డైనమిక్ ఎమ్మెల్యే రాజా గోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి.ఈ కార్యమంలో కాంగ్రెస్ పార్టీ మంచాల మండలకిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్,సంస్థాన్ నారాయణపుర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైకని నరేందర్ యాదవ్, ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా, మైనార్టీ నాయకుడు యండి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ప్రారంభం కానున్న జంక్షన్ ను పరిశీలించిన నగర ట్రాఫిక్ కమీషనర్ జోయల్ డేవీస్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 26 ....వారం రోజుల్లో తిరిగి ప్రారంభం కానున్న తార్నాక జ%శీ%క్షన్ పనులను బుధవారం హైదరాబద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ జోయల్ డేవీస్ పరిశీలించారు. ఇంకా మిగిలి ఉన్న కొన్ని అభివృద్ధి పనులు పెండింగ్లో ఉండటంతో ఆయన వెంటనే జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్లో మాట్లాడి పెండింగ్ లను త్వరగా చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఏసిపి సంపత్ కుమార్, నల్లకుంట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నర్సింగ్ రావు, ట్రాఫిక్ విభాగం ఇంజనీరింగ్ సెల్ ఇన్స్ పెక్టర్ భరత్ కుమార్ తదితరులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫికి కమీషనర్ జోయల్ డేవీస్ నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు అనేక చర్యలు తీసుకోబోతున్నట్లు చెప్పారు. డీసీపీ వెంట ఎస్సై నిరంజన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాం కళాశాలను సందర్శించిన యుజిసి - న్యాక్ బృంద సభ్యులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 26..... విద్యాసంస్థల పనితీరును-నాణ్యత ప్రమాణాలను అంచనా వేసి సరైన గుర్తింపును ఇచ్చేందుకుగానుయుజిసి - న్యాక్ బృంద సభ్యులు నిజాం కళాశాలను సందర్శించారు. ఈనెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు యుజిసి( యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ) కు చెందిన న్యాక్ NAAC- నేషనల్ అసెస్మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ ) సభ్యులు నిజాం కళాశాలలోని ప్రిన్సిపాల్ కార్యాలయం తో పాటు ప్లేస్మెంట్ సెల్, ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి, ఈ ఓ సి, పరీక్షల విభాగం, విమెన్ ఎంపవర్మెంట్ సెల్, క్రీడా విభాగం మొదలైన వాటితో పాటు ఆర్ట్స్, సోషల్ సైన్సు , కామర్స్ , సైన్సు, మేనేజ్మెంట్ లకు సంబంధించిన వివిధ డిపార్ట్ మెంటులను న్యాక్ బృంద సభ్యులు సందర్శించి సమగ్రంగా పరిశీలించారని నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏవీ రాజశేఖర్ తెలిపారు. అనేక అంశాలపైన్యాక్ బృంద సభ్యులు అడిగిన ప్రశ్నలకు తాము వివరించామని ఇందుకు వారు సంతృప్తి చెందారని ప్రిన్సిపాల్ చెప్పారు. న్యాక్ బృంద సభ్యుల సందర్శనని దృష్టిలో పెట్టుకుని గత కొంతకాలంగా తమ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఎంతో శ్రమించి నిజాం కళాశాలను తీర్చిదిద్దారని ప్రిన్సిపల్ తెలిపారు. చారిత్రక నిజాం కళాశాల ప్రగతి ప్రస్తానాన్ని మరింత ముందుకు తీసుకుపోయేందుకు నిరంతరం కృషి జరుగుతున్నదని, ఈ నేపథ్యంలోయుజిసి - న్యాక్ నుంచి ఉన్నతమైన గ్రేడు తమ కళాశాలకు వస్తుందని ఆశాభావాన్ని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏవీ రాజశేఖర్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ కళాశాలకు సూచనలు సలహాలు చేసి సహకరించిన ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, ఓ ఎస్ డి ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, యు జి సి డీన్ ప్రొఫెసర్ లావణ్య, నోడల్ ఆఫీసర్ డాక్టర్ జే. ఉపేందర్ లకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.



## మహా శివరాత్రి సందర్భంగా తెలంగాణ రాష్ట్రం,

యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూరు (యం) మండలంలోని కూరెళ్ల గ్రామంలో చారిత్రక త్రికుటాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకతీయుల కాలం నాటిది అయిన ఈ చారిత్రాత్మక దేవాలయం, అప్పట్లో పునరుద్ధరణకు గురైనట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. కాకతీయ ప్రతాప రుద్రుని పాలన కాలంలో, క్రీ.శ. 1294 జూన్ 24వ తేదీ గురువారం జేష్ట మాసం చంద్రగ్రహణం నాడు, కాకతీయ సేనాధిపతి చెరుకు వేలూరి బొల్లయ్య కుమారుడు రుద్రయుడు, వృత్తి సంఘమేశ్వర దేవుని సన్నిధిలో కూరెళ్ల దేవాలయాన్ని లక్ష్మి దరప్పన అనే పురోహితుడికి సర్వభోగ సహితంగా దానం చేసినట్లు శాసనాల ద్వారా స్పష్టం అవుతోంది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "మహాశివరాత్రి పర్వదినం నాడు ఈ చారిత్రాత్మక మందిరంలో ప్రత్యేక పూజలు చేయడం మా మహా పుణ్యం" అని పేర్కొన్నారు.



## జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 26మహాశివరాత్రి సందర్భంగా బుధవారం జగిత్యాల జిల్లా వ్యాప్తంగా శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. వేకువ జామున నుంచి భక్తులు మహాశివుడి దర్శనం కోసం బారులు తీరారు. గత ఆదివారం మొదలైన శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం వరకు జరగనున్నాయి. రాయికల్ మండలం కిష్టంపేటలోని శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, శ్రీ జ్ఞాన సరస్వతి మాత దేవాలయం లో అత్యంత వైభవముగా శ్రీ మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. బుధవారము ఉదయం శివాలయంలో నిత్యహవనంలు, శివపంచాక్షరీ జపాలు, నందీశ్వర పారాయణాలు, పంచసూక్త పఠనంలు, మూలమంత్ర జపాలు, వివిధ పారాయణాలను పారాయణీకులు గావించారు. అనంతరం అభిషేకములు నిర్వహించారు. ఈ వేడుకలను ఆలయ అర్చకులు వెంకట నరేష్, పవన్ ఆధ్వర్యములో అత్యంత వైభవముగా నిర్వహించారు. సాయంత్రం నిత్యపారాయణాల అనంతరం మట్టెలు, మంగళసూత్ర%శీ% ఎదుర్కోలు, శివపార్వతుల కల్యాణ మహోత్సవం అంగర%శీ%గా వైభవంగా నిర్వహించడమైనది. కల్యాణ మహోత్సవ%శీ% అనంతరం గ్రామ పుర వీధుల్లో శివ నామ స్మరణతో స్వామివారి పల్లకి సేవా, ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలలో పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ సంతోష్, ఉపాధ్యక్షులు గజేంగి శ్రీనివాస్, కార్యదర్శి ఆడెపు శివ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆడెపు సంజీవ్, కోశాధికారి గజేంగి ఆనందం, పద్మశాలి సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు.



## అయోధ్య బలరామున్ని దర్శించుకున్న-సూధం శేఖర్ సాగర్ మిత్ర బృందం

### శ్రీరాముడి దర్శన భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నాం-సూధం శేఖర్ సాగర్

హయత్ నగర్ వార్తా మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

ఉత్తర ప్రదేశ్ శ్రీరామ జన్మభూమి అయోధ్య మందిరం భారతదేశంలోని తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్యలో బలరాముడిని దర్శనం చేసుకున్న, సూదం శేఖర్ సాగర్-వారి మిత్ర బృందం లక్ష్మణ్, శ్రీను, మురళి వారు సందర్భంగా మాట్లాడుతూ అయోధ్యలోని రామ్ లలా విగ్రహం. దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని, ఇది హిందువులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఆలయ నిర్మాణం కల సహకారం కావడంతో ఈరోజు అయోధ్య బలరాముని దర్శనం మేము అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన పోటీ బీసీ అభ్యర్థుల మధ్యనే

### దాసు సురేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు - బీసీ రాజ్యాధికార సమితి.

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన సరైన ప్రాతినిధ్యం కరువైన బీసీ వర్గాలు గురువారం జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్నాయని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నిర్వహించిన రాష్ట్ర ముఖ్య నాయకుల కాన్ఫరెన్స్ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి , రెండవ ప్రాధాన్యతతో కూడిన తమ మద్దతును బీసీ అభ్యర్థులకే అందించాలని మూకుమ్మడిగా నిర్ణయించారు. ఎటువంటి రాజకీయ రిజర్వేషన్లు లేని కారణం చేత బిసిల రాజకీయ ప్రాతినిధ్యం తెలంగాణ రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో లేకపోవడం చేత ప్రధాన నిర్ణయాలు అట్టడుగు వర్గాలకు ప్రతికూలంగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల, టీచర్ల బీసీలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓటర్లు తమ మొదటి , రెండవ ప్రాధాన్యత ఓట్లను బీసీ అభ్యర్థులకే వేసి ప్రధాన పోటీ బీసీ అభ్యర్థుల మధ్యనే కొనసాగే విధంగా సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం ఆశించిన స్థాయిలో లేని బిసి అభ్యర్థుల గెలుపుకోసం అభ్యుదయ వాద ఓసీలు సైతం సహకరించాలని ,రాష్ట్రంలో కొనసాగుతున్న సామాజిక మార్పుకు ఓసీలు తోడ్పాటు అందించాలని దాసు సురేశ్ కోరారు.. సమసమాజ నిర్మాణం కొరకై అన్ని వర్గాలు భాగస్వాములు అవ్వాలని, తద్వారానే సామాజిక తెలంగాణ సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు.



## చైతన్యపురి కోసగుండ్ల శివాలయంలో బిఆర్ఎస్ యువజన నాయకుడు శివప్రకాష్ ప్రత్యేక పూజలు

శంకర్‌పల్లి : ఫిబ్రవరి: 26 :(వార్త మిర్రర్)



మహాశివరాత్రి సందర్భంగా బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్ లక్ష్మి నరసింహస్వామి కాలనీలోని కోసగుండ్లలో కొలువై ఉన్న శివాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు శివ ప్రకాష్ ను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ మాట్లాడుతూ.. మహా శివరాత్రి అందరికీ శుభం కలగాలని కోరారు. కార్యక్రమంలో బాశెట్టి అజయ్, గంగబోనీ రవి యాదవ్, సుబ్బు, తరుణ్, గణేష్, వెంకటేష్, పవన్, గానీ, ఆసిఫ్, కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఘనంగా చిన్న శంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు

శంకర్‌పల్లి: ఫిబ్రవరి: 26: (వార్త మిర్రర్)

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్న శంకర్‌పల్లి శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బుధవారం ఉదయం గం. 9 లకు విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం జరిగింది. సాయంత్రం గం. 5.30లకు దీక్షలో ఉన్న వారికి పండ్లను పంపిణీ చేశారు. రాత్రి గం. 12లకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. 27వ తేదీ గురువారం ఉదయం గం. 6 లకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, అనంతరం 6.30లకు శివపార్వతుల పల్లకి సేవ శివాలయం నుండి గ్రామ విధుల గుండా ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించగలరని, ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## పదవ తరగతి టాపర్లకు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఫౌండేషన్ తరపున చెక్కులు అందజేత

శంకర్‌పల్లి: ఫిబ్రవరి: 26:( వార్త మిర్రర్)

చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని అతిథి గృహంలో స్థానిక బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం సమక్షంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం మండల, మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి టాపర్ లకు విశ్వేశ్వర్ రెడ్డి ఫౌండేషన్ తరపున వారు విద్యార్థులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, నాయకులు పాండు, రాములు, వీరేందర్, లోకేష్, ప్రవీణ్, వెంకట్, ఆంజనేయులు, వెంకటరామిరెడ్డి, హరి గౌడ్, కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి ని పురస్కరించుకుని శివాలయం సందర్శించిన ప్రముఖులు

మిర్యాలగూడ , ఫిబ్రవరి 26:-( వార్త మిర్రర్) మహాశివరాత్రి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని శివాలయంలో బుధవారం ప్రముఖులు పూజలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు మున్సిపల్ మాజీ చైర్మన్లు తిరునగరు భార్గవ్, నాగలక్ష్మి భార్గవ్, రైస్ మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బండారు కుశలయ్య, రమేష్ లు నిర్వహించారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 26

బుధవారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల (బాలుర)పోలింగ్ కేంద్రాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి పలు పోలింగ్ కేంద్రాలలో సూచనలు చేశారు. గురువారం రోజున జరిగే పోలింగ్ నిర్వహణ కోసం పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పోలీస్ స్టేషన్ల వద్ద బిఎన్ఎన్ఎస్ యాక్ట్ (144) సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరైనా సరే ఎన్నికల నియమవళిని తప్పనిసరి సరిగా పాటించాలని అన్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకువాలి అని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో, జివాకర్ రెడ్డి, తహసీల్దార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సత్యాంజనేయ స్వామి ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవ

### - ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి కడ్తాల్ ఫిబ్రవరి 26 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మర్రిపల్లి గ్రామం లో శ్రీసత్యాంజనేయ స్వామి వారి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి దర్శనం చేసుకున్నటాస్క్ - సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని,స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని,స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు పాలకుర్ల యాదయ్య గౌడ్,కరుణాకర్ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులుబాలమోని నారయ్య గౌడ్,సురిగి జంగయ్య గౌడ్,మారమోని రాములు, సురిగి యాదయ్య గౌడ్,నిరంజన్ గౌడ్,మల్లయ్య గౌడ్,ఉడుతా యాదయ్య, రాజు,గౌతం,మహేష్,యశ్వంత్ రెడ్డి, ఈర్లపల్లి చందు,లక్ష్మన్, రాఘవేందర్, గడిగే శివ,బలమోని శివ,శివ,అజీజ్ లతో పాటుగ్రామస్తులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఓం నమఃశివాయ అంటూ మారుమోగిన శివాలయాలు

### - ముఖ్య అతిథిగా రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్

కల్వకుర్తి ఫిబ్రవరి 26 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని 7వార్డ్ లోని పురాతనమైన గచ్చు బాయి వద్ద శ్రీ రామలింగేశ్వర స్వామి శివాలయానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ నాగర్ కర్నూల్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ శ్రీ ఠాగూర్ బాలాజీ సింగ్ మహా శివరాత్రి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని అభిషేకం,ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని,అన్నదాతలకు సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని కోరుకున్నారు. అదేవిధంగా ఆలయ కమిటీ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్ ఎంకన్న మాజీ కౌన్సిలర్ బాలు నాయక్,మాజీ ఎంపిటిసి రామ్ పర్వతాలు, బ్లాక్ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు పరుష పాకుల శేఖర్ కేశవులు తదితరు నాయకులకు శాలువతో ఘనంగా సన్మానం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పోలె శివ రమేష్ తదితరులు పాల్గొన్నారు